# ఆశ్చర్యరీతిలో జరిగిన జాతీయ సువార్తికుల స

**రాజకీయ రహిత దేవుని రాజ్య స్థాపనే ధ్యేయంగా పనిచేస్తున్న "జీసస్ గాస్పెల్ మిషన్"**

## జాతీయ సువార్తికుల సదస్సు

ది. 17-11-2008 నుండి 19-11-2008 వరకూ మూడు దినాలు ఆశ్చర్యరీతిలో భీమవరం పట్టణములోని బేతనా బాలికల పాఠశాల యందు "జాతీయ సువార్తికుల సదస్సు" రెవ. డా. గంటే సుమంత్ కుమార్ అధ్యక్షతన జరిగినాయి. అంతకు ముందు పది దినాలు వర్షాలతో, తుఫాను వల్ల జిల్లా అంతా విస్తారమైన వర్షాలు పడ్డాయి. 16-11-2008న ఖైముక్ తుఫాను వస్తుందని తుఫాను హెచ్చరికల కేంద్రం హెచ్చరించింది. అయితే డా॥ సుమంత్‌కుమార్, జీసస్ గాస్పెల్ మిషన్ పాస్టర్లు అందరూ ప్రార్థించగా "ఖైముక్" తుఫానును దేవుడు తరిమి వేసి తమిళనాడు వైపు పారద్రోలినారు. దేవునికి స్తోత్రం. డా॥ సుమంత్ కుమార్ మాట్లాడుతూ దేవుడు గొప్ప కార్యం చేసారని ప్రతీ శుక్రవారం సంపూర్ణ ప్రార్థనలు, సేవకుల ప్రార్థనలు అందరి ప్రార్థనలతో దేవుడు ఆశ్చర్యకార్యము చేసియున్నారని తెలియజేసినారు. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, తమిళ నాడు, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి సేవకులు, సంఘు కాపరులు పెద్ద సంఖ్యలో విచ్చేసినారు. దైవసేవకురాలు రెవ. విల్‌ఫ్రెడ్ అమ్మగారు మూడు దినాలు వాక్య పరిచర్య చేసియున్నారు. ఇంగ్లాండు దేశమునుండి రెవ. విల్‌ఫ్రెడ్ గారు, బ్రదర్ పీటర్ గారు, శ్రీమతి డొన్నగార్లు పాల్గొన్నారు. 986 సేవకులకు సర్టిఫికెట్లు అందించినారు. 3 దినాలు రుచికరమైన









**"ఖైముక్" తుఫానును**

## గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులోనికి సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం

2008 నవంబరు 22న జరిగిన సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం ప్రపంచంలోనే మొట్ట మొదటిది. ఏ మినిస్ట్రీ గాని ఈలాగు కార్యం చేయలేదు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి శ్రీ రామకృష్ణ (హైదరాబాద్) తెలియజేస్తూ డా॥ సుమంత్ కుమార్ ఇది వరకూ 600 మంది ఆయా ప్రాంతాలలో సైకిళ్ళు అందించారని ఇప్పుడు 500 మందికి సైకిళ్ళు అందించినారని ఈ ఫోటోలను, వీడియో క్లిప్పింగ్స్‌ను గిన్నీసుబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సు హెడ్ క్వార్టర్సుకి పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా జరగలేదని ఆయన తెలిపారు. త్వరలో సర్టిఫికేట్ బహుమతి డా॥ సుమంత్ కుమార్ గారికి అందించనున్నట్లు తెలియజేశారు.

## సైకిళ్ల పంపిణీ కార్యక్రమ దృశ్యమాలిక

జాతీయ సువార్తికుల కన్వీనర్, రక్షణ సువార్త సభల కన్వీనర్ డా॥ గంటా సుమంత్ కుమార్ మాట్లాడుతూ దేవుడు ఆశ్చర్యముగా సదస్సు, సభలు, సైకిళ్ళు కార్యక్రమంను జరిగించారని దేవునికి వందనములు తెలియజేశారు. ప్రార్థించిన ప్రతీ ఒక్కరుకు కృతజ్ఞతలు తెలియజేశారు.